సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అన్నమయ్య
శుక్రవారం | 4 జులై 2025
పేజీలు 8





# బెంగళూరు, మల్లేశ్వరం బాంబ్‌బ్లాస్ట్‌లో
# ఇద్దరు కీలకం





అమానుల్లా ఏ అబూ బకర్ సిద్ధిఖీ(55)
నాగూర్ తమిళనాడు

- ఉగ్రవాదుల కుటుంబ సభ్యులు అరెస్టు
- ఉగ్రవాదుల ఇళ్ల నుంచి పేలుడు సామాగ్రి స్వాధీనం
- నిర్మానుష ప్రదేశంలో నాలుగు బాంబులను నిర్వీర్యం చేసిన బాంబు స్క్వాడ్ అధికారులు
- ఇద్దరు ఉగ్రవాదులు అల్ ఉమా ఉగ్రవాద సంస్థకు చెందిన వారు
- 3 ప్రధాన నగరాల మ్యాప్‌లు, రైల్వే మ్యాపులు స్వాధీనం
- 50 బాంబులు తయారు చేసే పేలుడు సామాగ్రి స్వాధీనం
- బాంబులు తయారిలో ఇద్దరు ఉగ్రవాదులు సిద్ధహస్తులు
- మీడియా సమావేశంలో కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్

3లో



మన్సూర్ ఏమహమ్మద్ అలీ(45)
మేలపలయం, తమిళనాడు







## అన్నమయ్య ప్రాజెక్టు బాధితులకు ఆదుకోవాలి

-అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజుల ఖాదర్ బాషా



**రాజంపేట మేజర్ న్యూస్:** ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించి వైసిపి నాయకులపై దుమ్మెత్తి పోసిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ అన్నమయ్య ప్రాజెక్టు గురించి ఏమాత్రం పట్టించుకోవడం దారుణమని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి పూల భాస్కర్ లతోపాటు అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్వరంతో ఘాటైన విమర్శలు చేశారు. ఈరోజు వారు రాజంపేట మండలం బాదన గడ్డపై వెలసిన అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించి, అన్నమయ్య ప్రాజెక్టు వరద పీడిత గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి అక్కడ నివసిస్తున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నమయ్య ప్రాజెక్టులో 2.38 టీఎంసీల నీరు నింపి 22,500 ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించే

మిగతా 2లో

## జోరు వానలో సుపరిపాలన తొలి అడుగు

-వర్షంలోనే సుపరిపాలన కొనసాగిస్తున్న చమర్తి
-డిబిఎన్ పల్లిలో ఇంటింటికి సుపరిపాలన
-మీ సంక్షేమం మా బాధ్యత
-చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా రాజంపేట మండలం డిబిఎన్ పల్లిలో రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జోరు వానలో కూడా తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం సాయంత్రం డిబిఎన్ పల్లిలో పలు వార్డులలో ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ,

మిగతా 2లో





## అన్నమయ్య ప్రాజెక్టు బాధితులకు ఆదుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**లక్ష్యంతో ప్రాజెక్టును ఇక్కడ నిర్మించాలని అయితే వైసీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణా కోసం ప్రాజెక్టులో సామర్థ్యానికి మించి నీటిని నింపి గేట్లు ఎత్తకుండా ప్రాజెక్టు తెగిపోయేందుకు కారణమయ్యారని విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయిన సమయంలో 40 మంది ప్రాణాలు నీటిలో కలిసిపోయాయని అదేవిధంగా వందలాది పశువులు కొట్టుకుపోవడంతో పాటు ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివసిస్తున్న పులపుతూరు, బగ్గిడిపల్లి ,తొగురుపేట, మందపల్లి శేషమాంబపురం, గుండ్లూరు గ్రామాల్లో ప్రాణ నష్టం పసు నష్టం తో పాటు నివసిస్తున్న రైతుల పంట పొలాలు ఇసుకమేటలు వేశాయని తెలిపారు. చాలామంది ఇల్లు కొట్టుకుపోయి కట్టుబట్టలతో మిగిలారని అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం వారికి ఏమాత్రం సహాయ సహకారాలు అందించలేదని చెప్పారు. ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు వెంటనే అన్నమయ్య వరద గ్రామాల్లో సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని వారిని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ప్రాజెక్టు గురించి, ప్రాజెక్టు దిగువ గ్రామాల్లో పూర్తిగా నిరాశ్రులైన ప్రజల గోడును పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మించడంతోపాటు మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వమే వారికి ఇల్లు నిర్మించి ఇచ్చి అన్ని విధాల ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్నమయ్య ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో గ్రామాలకు చెయ్యేరు నది వెంబడి రక్షణ కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితుల సమస్యల పై ఒక ప్రత్యేక గాంధీ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగే వరకూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను నిద్ర పోనివ్వకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, సేవాదల అధ్యక్షుడు అమీర్ భాష, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గిరిబాబు, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, డిసిసి జనరల్ సెక్రెటరీ సయ్యద్ మస్తాన్, రియాజ్, సుండుపల్లి మండల అధ్యక్షుడు సల్మాన్, రాజంపేట మండలాధ్యక్షుడు మహదేవ య,ఒంటిమిట్ట మండలాధ్యక్షుడు గంట గురవయ్య, సుండుపల్లి మైనారిటీ మాబా, ఇర్ఫాన్, ఎం.ఈర్షద్ అలీ, చాన్ బాషా, సేవాదల్ విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## జోరు వానలో సుపరిపాలన తొలి అడుగు



**(మొదటి పేజీ తరువాయి)**సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మా బాధ్యతగా భవిష్యత్తులో మరింత మెరుగైన పాలనకోసం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చేపడుతున్నామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం డిబిఎన్ పల్లి,బూత్ నెంబర్ 177, 178,179 లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి ప్రభుత్వం నుండి అందుతున్న పథకాల గురించి, భవిష్యత్ లో చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి,అలాగే రాష్ట్రం లో జరుతున్న అభివృద్ధి గురించి ప్రజలకి వివరిస్తూ,వారి అభిప్రాయాలను సేకరించారు.అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట రూరల్ టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ టిడిపి అధ్యక్షుడు బాపనయ్య నాయుడు, బాసినేని వెంకటేశ్వర నాయుడు సంజీవరావు, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, దొంతం శివ, సుబ్రహ్మణ్యం నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, మాజీ సర్పంచ్ మల్లికార్జున్ నాయుడు, పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్ నాయుడు, మేడి కొండు రవికుమార్ నాయుడు, దివాకర్ నాయుడు, రమేష్ బాబు, నాగినేని నవీన్, మేడి కొండు వెంకటేశ్వర్లు, సురేంద్ర, ముళ్ళగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, డాక్టర్ నవీన్, ఎక్స్ ఎంపీటీసీ గుడారు సుబ్రహ్మణ్యం నాయుడు, బూత్ కన్వీనర్ నాగినేని శంకర్, ఊటుకూరు చెంగల్ రాయుడు, వెంకట్ స్వామి, టెక్సమో మల్లికార్జున నాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వర్ల నాయుడు, శ్రీనివాసులు,వరదయ్య, యువ నాయకులు పరుశురాం నాయుడు, కొల్లపనేని వెంకటేశ్వర్లు, వరదయ్య గారి పల్లి సర్పంచ్ హరి, సతీష్, కళాధర్, రామ్మోహన్, ఎస్సీ నాయకులు రామ్మోహన్, వాణి పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**-ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్క పేదింటికి చేరాలి**

**చిన్నమండెం మేజర్ న్యూస్:** మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



## ఆయుర్వేద వైద్యంతో ఎంతటి జబ్బులు నైనా అరికట్టవచ్చు

**-నూరుల్లా ట్రస్ట్ అధినేత అబ్దుల్ క్వారీ సుహాన్**

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఒంటిమిట్ట మండలంలో మలకటిపల్లి క్రాస్ నందు నూరుల్లా ట్రస్ట్ అధినేత అబ్దుల్ కోరి సుహాన్ మాట్లాడుతూ మానవునికి ఎటువంటి జబ్బులకైనా పనిచేస్తుందని ఎంతటి జబ్బుకైనా ఎంతో చక్కగా పనిచేస్తాయని ఎంతోమంది యాదిగ్రస్తులు ఆయుర్వేద ఔషధాలతో తమ జబ్బులు నయం చేసుకున్నారని ఒంటిమిట్ట మండలంలోని చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి ఎంతోమంది ఆయుర్వేద వైద్యంతో తమ జబ్బులు నయం చేసుకున్నారని అంతేకాకుండా ఆయుర్వేద ఔషధాలతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అబ్దుల్ క్వారీ సుహాన్ అన్నారు.





## CHANGE OF NAME

I, Akepati Sandhya D/O Akepati Jagadeeswar Reddy, residing at Korlakunta Cross, Mukkavaripalli Village, Obulavaripalli Mandal, Annamayya District, Andhra Pradesh, do hereby declare that my name has been wrongly mentioned as Akepati Sandhaya D/O A Jagadeeswar Reddy in my ICSE Class X Marks Memo. The correct name is Akepati Sandhya D/O Akepati Jagadeeswar Reddy, which is reflected in all other legal and academic records.
This declaration is made to correct the records with the ICSE Board accordingly.

Sd/-
Akepati Sandhya
Date: [Insert Today's Date]
Place: Annamayya, Andhra Pradesh




# రాజీలేని పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యం

**నందలూరు మేజర్ న్యూస్:** రాజీలేని సమరశీల పోరాటాలు యుటిఎఫ్ ( యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) కే సాధ్యమని నందలూరు యుటిఎఫ్ నాయకులు హరినాథ్ ,రమేష్, కృపానందం, సుధాకర్, శామ్యూల్ పేర్కొన్నారు. గురువారం నాడు యుటిఎఫ్ ఆధ్వర్యంలో బదిలీ పై వెళ్లిన యూ టి ఎఫ్ సీనియర్ నాయకులకు సన్మాన కార్యక్రమం స్థానిక నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు షేక్ రౌఫ్ బాష, మస్తాన్ రెడ్డి, విశ్వనాధ్, వరప్రసాద్, మాట్లాడుతూ యుటిఎఫ్ నాటినుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపైరాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. శ్రీనివాసులు, యుటిఎఫ్ మహిళా విభాగం అధ్యక్షురాలు రజనీ, కమిటీ సభ్యులు ఇమామ్ భాష., ఆనంద్, విజయ్ కుమార్, రెడ్డన్న, కిరణ్ బాబు, వేంకటేశ్వర గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**నందలూరు మేజర్ న్యూస్:** నేడు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. మండలం లోని అన్ని శాఖల అధికారులు సమస్యల పై చర్చించి పరిష్కారం దిశగా ముందుకు తీసుకు పోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశం మండల సభా భవనం నందు ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, పాల్గొంటారు.

# సౌమ్య నాథ సేవా ట్రస్టు ద్వారా భక్తులకు అన్నప్రసాద వితరణ

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల పరిధిలో గల శ్రీ సౌమ్య నాథ సేవా ట్రస్ట్ ద్వారా నేటి నుండి జరగనున్న శ్రీ సౌమ్య నాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యుల సమావేశం నందు తీర్మానం ఆమోదం చేయడం జరిగింది అని అధ్యక్షుడు యెద్దల సుబ్బరాయుడు తెలిపారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు యెద్దల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే శ్రీ సౌమ్య నాథ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం వెలుపల ఉన్న శ్రీ సౌమ్య నాథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అని తెలిపారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ట్రస్ట్ సభ్యులు ఆమోదం తెలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చక్రాల రామ సుబ్బన్న, గంటా వాసుదేవయ్య, టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, నందలూరు సర్పంచ్ మొడపోతుల రాము మరియు సభ్యులు పాల్గొన్నారు.







# బెంగళూరు మల్లేశ్వరం బాంబు బాస్ట్‌లో ఇద్దరు కీలకం






**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2013లో బెంగళూరు మల్లేశ్వరంలో జరిగిన బాంబు బాస్టులో ఇద్దరు ఉగ్రవాదులు అబుబకర్ సిద్దిక్ అలియాస్ అమానుల్లా, మహమ్మద్ అలి అలియాస్ మన్సూరులు కీలక పాత్ర పోషించారని కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ 1999లో చెన్నై తిరుచ్చి, కోయంబత్తూరులో బాంబు బాస్టు కేసులో అబుబకర్ సిద్దిక్, మన్సూరు అలీలు నిందితులు అన్నారు. అనంతరం వీరు రాయచోటికి వచ్చి మారు పేర్లతో స్థిరపడి వివాహాలు చేసుకుని సాధారణ జీవనం సాగిస్తున్నారన్నారు. వీరు భయంకరమైన తీవ్రవాదులు అన్నారు. ఈ ఉగ్రవాదుల ఇళ్లలో సోదాలు నిర్వహించి బాంబుల తయారీకి ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు. 50 నుంచి 60 బాంబులు తయారీకి ఉపయోగించే సామాగ్రి ఇద్దరి ఇళ్లలో లభించిందన్నారు. అంతేకాకుండా మూడు ప్రధాన నగరాల మ్యాప్లు, రైల్వేకు సంబంధించిన మ్యాపులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉగ్రవాదులు ఆల్ ఉమా ఉగ్రవాద సంస్థకు చెందిన వారన్నారు. వీరు ఇద్దరు భారతదేశంలో అనేక నగరాలను పర్యటించారన్నారు. అంతే కాకుండా గల్ఫ్ దేశాలలో కూడా పర్యటించినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. 2025 జూన్ 30న తమిళనాడు పోలీసులు పలు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులపై జారీ చేసిన అరెస్టు వారెంట్లను అమలు చేశామన్నారు. ఈ నిందితులు 1999 నుండి పరారై గత 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో అబూబకర్ సిద్ధిక్ అలియాస్ అమానుల్లా, మహమ్మద్ ఆలీ అలియాస్ మన్సూరు పేరుతో చలామణి అవుతున్నారన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పోలీసులు రాయచోటిలోని కొత్తపల్లి, మహబూబ్ బాషా వీధులలో నివాసం ఉంటున్న ఉగ్రవాదుల ఇళ్లను సోదా చేయడం జరిగిందన్నారు. ఈ గృహ శోధనలో భారీ మొత్తం లో విస్ఫోటక పదార్థాలు లభించాయన్నారు. ఈ పదార్థాలు భారతదేశ పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే స్థాయిలో ఉన్నాయ న్నారు.

### ఉగ్రవాదుల ఇళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు

ఉగ్రవాదుల ఇళ్లలను సోదాలు చేసి పోలీసులు విస్ఫోటక వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, స్లర్రీ ఎక్స్ ప్లొసివ్, 20 కేజిల సూటికేసు బాంబులు, పొటాషియం నైట్రేట్, పొటాషియం క్లోరేట్, పొటాషియం పెర్మాంగనేట్, గన్ పౌడర్, డ్యాగర్ (పిచి కత్తి), కొడవళ్లు, టైమర్ల కోసం గడియార యంత్రాలు, పుల్ స్విచ్లు, ప్రెషర్ స్విచ్లు, స్పీడ్ కంట్రోలర్లు, గ్యాస్ ట్యూట్ అరెస్టర్లు, పేలుళ్ల సమయంలో గాయాలకు ఉపయోగించే బాల్ బెరింగ్స్, నెట్ బోల్టు, మానిటరింగ్ కోసం బైనా క్యూలర్స్, వాకీ- టాకీలు, రెడియో పరికరాలు, మొబైల్ ఫోన్లు, చెక్ పుస్తకాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం, డిజిటల్ స్టోరేజ్ పరికరాలు, ముస్లిం సాహిత్యం, భారతదేశంలోని నగరాల మ్యాపులు, టైమింగ్ సర్క్యూ ట్ల మాన్యువల్స్, కోడింగ్ బుక్స్, ఆస్తి మరియు ప్రయాణ పత్రాలు, హ్యాకింగ్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్ పరికరాలు లభించాయన్నారు.

### ఉగ్రవాదుల కుటుంబ సభ్యులు అరెస్టు

ఉగ్రవాదుల ఇళ్లను సోదాల సందర్భంగా అబుబకర్ సిద్ధిక్ అలియాస్ అమానుల్లా భార్య సైరా భాను, మహమ్మద్ అలి అలియాస్ మన్సూరు భార్య షేక్ షమీంలు మహిళా పోలీసుల పై దాడికి యత్నించారన్నారు. ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయ్యా యని తెలిపారు. గురువారం నాడు మహిళ పోలీసులపై దాడికి యత్నించిన వారిని అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్ కు పంపండం జరిగిందన్నారు. వీరికి నిందితుల ఉగ్రచర్యలపై ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

### నిందితులపై గతంలో నమోదైన కేసులు

అబుబకర్ సిద్ధిక్ అలియాస్ అమానుల్లా అనే ఉగ్రవాది 1995లో చెన్నై చింతాద్రిపేటలో హిందూ మున్నాని కార్యాలయంలో బాంబు పేలుడు కేసులో, 1995లో నాగూరులో పార్శిల్ బాంబు పేలుడు (తంగం మరణం) కేసులో, 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూరు, కేరళలో 7 చోట్ల బాంబులు పెట్టడం కేసులో, చె న్నై పోలీస్ కమిషనర్ కార్యాలయం లక్ష్యంగా చేసుకోవడం కేసులో, 2011లో మధురైలో ఎల్.కె. అద్వానీ రథయాత్ర సమయంలో పైప్ బాంబు కేసులో, 2012లో వెల్లూరులో డాక్టర్ అరవింద్ రెడ్డి హత్య కేసులో, 2013లో బెంగళూరు మల్లేశ్వరంలో బీజేపీ కార్యాలయం సమీపంలో బాంబు పేలుడు కేసుల్లో నిందితుడిగ ఉన్నట్లు తెలిసిందన్నారు.

### నాలుగు బాంబులను నిర్వీర్యం చేసిన బాంబు సాండ్ అధికారులు

ఉగ్రవాదుల ఇళ్లలో నుంచి స్వాధీనం చేసుకున్న టిఎన్ టి (ట్రై నైట్రో ట్యూలెన్) బాంబులను బాంబు స్క్వాడ్ అధికారులు గురువారం సాయంత్రం నిర్మానుష ప్రదేశంలో నిర్వీర్యం చేశారు. విజయవాడ నుంచి వచ్చిన ఫోరోనిక్స్ నిపుణులు బాంబులు నిర్వీర్యం చేసిన అనంతరం నమూనాలు సేకరించడం జరిగింది. ముందుగా డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడులు బాంబులను పరిశీలించిన అనంతరం బాంబు వాడు అధికారులు బాంబులను నిర్వీర్యం చేశారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అర్బన్ సి ఐ చలపతి గట్టి చర్యలు తీసుకున్నారు.

### ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన బృందాలు

ఈ ఉగ్రవాదులను పట్టుకోవడంలో ఆపరేషన్ నిర్వహించిన మూడు బృందాలను కర్నూల్ రేంజ్ డిఐజి డాక్ట ర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు అభినందించారు. ఈ బృందాలలో రాజంపేట ఏ ఎస్పి రామనాథ హెగ్డే, రాయచోటి డిఎస్పీ క్రిష్ణ మోహన్, మదనపల్లె డిఎస్పీ మహేంద్ర, రాయచోటి అర్బన్ సి ఐ చలపతి, రూరల్ సి ఐ వరప్రసాద్, సెబర్ సెల్ సిఐ, సెబర్ సెల్ ఆర్ ఐ, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఉన్నారు. మరికొంత మంది నిందితుల వివరాలు గుర్తించే పనిలో ఉన్నారన్నారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలకేంద్రంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఇంటింటికీ తెలుగు దేశం పార్టీ కార్యక్రమాన్ని కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి జనం బాట పట్టి.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలనూ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను నిరుపేదలకు పింఛన్లు, ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఇంకా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున, నిరుద్యోగ భృతి, కుట్టు మిషన్లు, ఇలా ఎన్నో పథకాలను ప్రజల కోసం తీసుకు వచ్చామని, అలాగే గ్రామాల్లో పలు మౌలిక సదుపాయాలు రహదారులు త్రాగునీరు భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు ప్రజలకు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులుసీడ్ మల్లికార్జున నాయుడు, మస్తాన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, త్యాగరాజు, ఎర్రగుడి సురేష్, కె.వి రమణ, బషీర్, కట్ట హరినాథ్, భజయంత్రి రామానుజులు, ముత్తుకూరు మౌలా, విజయ్ కుమార్, శివరాం రెడ్డి, జనార్దన్ రెడ్డి, పాస్టర్ సీనా, కట్ట సురేంద్ర నాయుడు, రామకృష్ణంరాజు, మూగి రవిచంద్ర, తులసీదర్ నాయుడు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు

హెచ్చరించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలో అధిక వడ్డీలు తీసుకుంటూ అమాయక ప్రజలను పట్టిపీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా హెచ్చరించారు. బుధవారం వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న బొజ్జ రాజేంద్ర అలియాస్ కోళ్ల రాజు కుటుంబ సభ్యులను ప్రభుత్వ ఆసుపత్రి శవపరీక్ష గది వద్ద పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో అధిక వడ్డీలతో పేద ప్రజల ఆస్తులను,ప్రాణాలను బలిగుంటున్న వారిపైన క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. రెండు రూపాయల వడ్డీ కంటే ఎక్కువ తీసుకుంటున్న వారి గురించి బాధితులు పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. మదనపల్లి పట్టణంలో కాల్ మనీ కేసులు ఎక్కువవుతున్నాయని,పోలీసులు వీటిపైన ప్రత్యేక శ్రద్ధ చూపించి అధిక వడ్డీలకు వ్యాపారం చేస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు,డ్యాన్స్ రెడ్డెప్ప, నాగమణి,మృతుని బంధువులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో కూటమి ఏర్పడినప్పటి నుండి శ్రీకారం చుట్టిన నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నమయ్య జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాష్ అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట యానాదిపల్లి జ్యోతి కాలనీ గ్రామాలలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలనకు తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో ప్రతి ఇంటికి తెలుసుకోవడానికి ఇదొక చక్కటి కార్యక్రమం అని వారు అన్నారు. ఇందులో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరంతర శ్రమజీవి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమై పోయేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్రంలోని ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో కార్యక్రమం ఈ కార్యక్రమం విప్లవాత్మకంగా జరుగుతున్నదని పథకాలు అందని ప్రజలకు ఇదొక సువర్ణ అవకాశమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ కార్యక్రమానికి ప్రజలు నీరాజనాలర్పి స్తున్నారని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో ఈ కార్యక్రమం జరుగుతున్నదని ప్రతి ఒక కుటుంబానికి అవసరమైన పథకాలు విషయంలో రాజీ లేకుండా వచ్చిన పాలకులకు తెలియజేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జయప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగంపేట నాయకులు తళ్లెం రమణారెడ్డి, గడికోట సుబ్బరాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగరాజు రవికుమార్ రాజు, పందేటి వెంకటరామరాజు, ఎర్రగుండ్ల నీలకంఠయ్య , కొమ్మ శివ ,డి కృష్ణంరాజు, సూరపురా సుబ్బరాజు, ఉప్పరపల్లి పరుశురాం రెడ్డి ముని పెంచల్ రెడ్డి, దుద్యాల అనిత దీప్తి, మౌలా, ఆకేపాటి సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు దాంతోపాటు ఆగస్టు 15 నుండి ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నట్లు పీలేరు పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మల్లెల రెడ్డి భాష అన్నారు.పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు కేజీఎన్ రెడ్డి భాష నేతృత్వంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమాన్ని రెండో రోజు నిర్వహించారు. వారు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు తమకు చేరుతున్నాయా అంటూ ప్రజలకు అడిగి తెలుసుకుంటూ ఇక మీదట కూడా ప్రవేశపెట్టనున్న పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచుతూ వారికున్న సమస్యలు కూడా తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతయ్య, బషీర్, సురేష్, అమీరుల్లా, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# జీవన ప్రమాణాలు పెంపొందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి



**పీలేరు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం లో భాగంగా పీలేరు టౌన్ జోన్‌బి1 యల్లమంద క్రాస్‌లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి ఆ ప్రాంతంలో ఉన్న అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సంక్షేమాల గురించి ప్రజలకు వివరించారు. అంతేకాకుండా సంపద సృష్టించి పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి, మెరుగైన జీవన విధానాలను పెంపొందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలుసాధ్యమవుతుందనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు, జోన్ 1 కన్వీనర్ కొత్తపల్లి శ్రీనాథ రెడ్డి, జోన్ 1 కో కన్వీనర్ గుర్రం నరేష్, రామ్ కుమార్ రెడ్డి, యూనిట్ కన్వీనర్ టీడీపీ సీనియర్ నాయకులు జయచంద్రా రెడ్డి, షామియానా (జయన్న)ప్రముఖ నాయకుడు పోలిశెట్టి సురేంద్ర, బూత్ కన్వీనర్ రెడ్డిముని, అబ్బవరం సురేష్, హనీఫ్,, షరీఫ్, విజయ్, డైరెక్టర్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరణ

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయితీ కార్యదర్శిగా సెక్పుతుల్లా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నేత, పీలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ నాయుడు, తదితరులు నూతన కార్యదర్శిని కలిసి సత్కరించి విధులకు స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య, మురుగుపారుదల వ్యవస్థ లోపాలు, పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు, తదితర సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ప్రజలకు నిత్యంఅందుబాటులోఉంటూ సేవ చేస్తామని ఈసందర్భంగాకార్యదర్శిఅన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళకిషోర్‌నాయుడు,బాలచందర్, శ్రీనివాసులు,నాగరాజా,శేఖరనాయుడు,అది నారాయణ రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



# 6వ వార్డులో ఘనంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన శ్రీరామినేని సహదేవ నాయుడు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గొల్లపల్లి నందు గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం వార్డు ఇంచార్జ్ శ్రీరామినేని సహదేవ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకి శ్రీరామినేని సహదేవ నాయుడు శాలువా,పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే స్థానికంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల గురించి,ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అర్హులైన వారికి అందుతున్నది,లేనిది వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేక్రమంలో ప్రజల ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే త్రాగునీరు రోడ్లు,వీధిదీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కాగా సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమానికి హాజరైన మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషాకు స్థానిక వార్డు ప్రజలు,మహిళలు హారతులు స్వాగతం పలికారు. వార్డు పర్యటనలో స్థానిక చౌక దుకాణాన్ని సందర్శించి కార్డుదారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే బియ్యం కోసం స్టోర్ కు వచ్చిన వృద్ధులతో మాట్లాడి మీరు ఇకపై స్టోరుకు రావద్దని,డీలరే నేరుగా బియ్యం,సరుకులు మీ ఇంటి వద్దకే చేర్చుతారని,ఇకపై వృద్ధులకు ఇండ్ల వద్దకే సరకులు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలం ప్రగతిని ప్రజలకు వివరించడానికి తలపెట్టిన సుపరిపాలలో తొలిఅడుగుకు మహిళలు,ప్రజలను అనూహ్య స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకంలో ప్రతి విద్యార్థికి 15 వేలు,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,దీపం పథకం కింద అర్హులకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఆగస్టు నుంచి మహిళలకు బస్సు ప్రయాణం,రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకంతోపాటు నిరుద్యోగ యువతకు డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు,పోలీస్ శాఖలో నియామకాలు, పారిశ్రామిక రంగంలో ఉపాధి కల్పనకు ఒప్పందాలతో ప్రగతిపథంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన భోజనంఅందిస్తున్నమని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి ఆర్థిక విధ్వంసం సృష్టించిందని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో దిగజారిన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూముఖ్యమంత్రిచంద్రబాబురాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తప్పక పాల్గొనాలని,హాజరు కాని వారిపై చర్యలు ఉంటాయిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు నాయకులు నజీర్,రెడ్డెప్ప, ఎంవిఆర్,రమేష్, ప్రమీల,పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణారెడ్డి,సాంస్కృత విభాగం జిల్లా నాయకులు డాన్స్ రెడ్డెన్న,మండలఉపాధ్యక్షులుమాకినేని చంద్రశేఖర్, క్రిస్టియన్‌సెల్‌నాయకులుజాన్‌బాబు,రామిశెట్టి కృష్ణ (కమలా మర్రి),బండి పవన్ కుమార్,రామిశెట్టి రెడ్డి కేశవ,ఎస్సీ సెల్ నాయకులు సూదిళ్ల సుధాకర్,నవీన్ చౌదరి,జేసిబి మధు,బెస్త రమణ,జివి నాయుడు,డి.రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్స్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# రోగుల దగ్గర నుండి ఆసుపత్రుల యాజమాన్యం వారు ఎటువంటి నగదు తీసుకోరాదు

– ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ప్రోటోకాల్ ను ట్రస్టుతో ఎంప్యానల్ అయిన ఆసుపత్రులన్నీ పక్కాగా పాటించాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి,మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కార్డు ఉన్న రోగుల దగ్గర నుండి ఆసుపత్రుల యాజమాన్యం వారు ఎటువంటి నగదు తీసుకోరాదని, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ప్రోటోకాల్ ను ట్రస్టుతో ఎంప్యానల్ అయిన ఆసుపత్రులన్నీ పక్కాగా పాటించాలని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన ఆరోగ్యశ్రీ క్రమశిక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆరోగ్యశ్రీ సమన్వయకర్త లోకవర్ధన్ సమావేశాన్ని ప్రారంభించి జిల్లాలోని వివిధ ఆసుపత్రుల యాజమాన్యం వారి పైన వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారి దగ్గర నుండి అమరావతి హాస్పిటల్స్ యాజమాన్యం వారు 2500 రూపాయలు తీసుకున్నారని, బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారు 16 వేల రూపాయలు, దేశాయ్ హాస్పిటల్స్ తీసుకున్న నగదు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టుతో ఏంప్యానల్ అయిన ఆసుపత్రులన్నీ ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఈ పథకంలో ఆసుపత్రుల యాజమాన్యం రక్త పరీక్ష, సిటీ స్కాన్, తదితర సేవలకు ఎటువంటి నగదును తీసుకోరాదన్నారు. కీళ్ల సమస్యల గురించి వచ్చే వారిని తప్పుదారి పట్టించరాదన్నారు. రోగులను మానవతా దృక్పథంతో చూడాలని, వారికి కనీస అవసరాలు అయిన నీరు, తదితర సదుపాయాలను అందివాలన్నారు. ఆసుపత్రుల లో ఉన్న కియోస్క్ లను నూతనీకరించుకోవాల న్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ వారు రూపొందించిన ప్రోటోకాల్ ప్రకారం డిశ్చార్జ్ అయిన వారికి ఇవ్వవలసిన సేవలను ఇవ్వాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో జిల్లాలోని వివిధ రోగుల దగ్గర నుండి అందిన ఫిర్యాదులపై సమీక్షిస్తూ ఆసుపత్రుల యాజమాన్యం వారు తీసుకున్న నగదును తిరిగి రోగులకు ఇచ్చేశారా లేదా అని అడగగా ఆసుపత్రుల యాజమాన్యం వారు ఇచ్చేసామని సమాధానం ఇచ్చారు. అనంతరం ఆసుపత్రుల యాజమాన్యం వారు తీసుకున్న నగదులో 50 శాతం జరిమానా వేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త లోకవర్ధన్, జిల్లాలోని వివిధ ఆసుపత్రుల నిర్వాహకులు, ఫిర్యాదుదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కూడా చైర్మన్ ముక్కా



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** గంగరాజు పోడు గ్రామం నందు శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన చాటి ముద్దలు కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ముక్కా వరలక్ష్మి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా సాయి వికాస్ రెడ్డి . రైల్వే కోడూరుమండలం, గంగరాజు పోడు గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన చాటి ముద్దలు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మరియు సతీమణి ముక్కా వరలక్ష్మి , ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ యువ నాయకుడుముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి సంప్రదాయాలపైనేటితరానికిఅవగాహన కల్పిస్తాయి అని పేర్కొన్నారు. అనంతరంప్రజలతోసన్నిహితంగామమేకమైన నేతలు గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నేతలు,గ్రామ ప్రజలు హాజరై, గంగమ్మ తల్లి ఆశీస్సులు పొందారు.





# వక్ఫ్ బోర్డు బిల్లు చట్టానికి వ్యతిరేకంగా

– ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్‌లో బోర్డు

– సబ్ కలెక్టర్‌కి మెమోరండ సమర్పించారు

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లో బోర్డు తరఫున గురువారం రాజంపేటలో ముస్లిం సంఘాల తరఫున జేఏసీఏ బాధ్యులు స్థానిక కలెక్టరేట్ ఆఫీస్ లో వక్షతవరణ చట్టానికి వ్యతిరేకంగా మెమోరండం సమర్పించడం జరిగింది. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లో బోర్డు తరఫున జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ వక్ఫ సవరణ బిల్లు అనేది ఒక నల్ల చట్టమని దానిని ప్రభుత్వం వాపసు తీసుకునేంతవరకు తమ యొక్క ఈ నిరసన కొనసాగుతుందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఈ వినతి పత్రం సమర్పణ కార్యక్రమం గురువారానికి మూడవ రోజు జరుగుతుందని బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ బాధ్యులైనటువంటి సిద్ధిక్, మొహిద్దిన్, ఆరిఫ్ అల్తాఫ్, అబ్దుల్ మునాఫ్, రియాజ్, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ రహీం, గౌస్, జునేద్ హజరత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

ఆర్టీసీ డిఎం దిలేశ్వరరావు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో సిద్ధవటం మండలంలోని నేకనా పురం గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కడప ఆర్టీసీ డిఎం దిలేశ్వరరావు గురువారం మాట్లాడుతూ నేకనాపురం గ్రామానికి కడప నుండి ప్రతిరోజు ఉదయం 7 ఏడు గంటలకు బయలుదేరి భాకరాపేట, మీదుగా నే క నా పురం గ్రామానికి 7:30, నిమిషములకు చేరుకొని బెటాలియన్ హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ప్రతిరోజు విద్యార్థుల సంఖ్య 20 మంది తప్పనిసరిగా ఉండాలని తెలిపారు రహదారి ఇరువైపులా ఉన్న కొన్ని పిచ్చి మొక్కలను తొలగింపు,చేపట్టాలని గ్రామస్తుల కు,తెలిపామని శుక్రవారం నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నేత వీరనాల రామచంద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

# వైభవంగా గంగారపు విరాట్ అగస్త్య పుట్టినరోజు వేడుకలు

- హాజరైన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,గంగారపు స్వాతిల మనువడు గంగారపు వెంకట్ నరేన్,రాణీల కుమారుడు గంగారపు విరాట్ అగస్త్య పుట్టినరోజు వేడుకలు ప్రముఖ పర్యటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల కు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరై చిన్నారి విరాట్ అగస్త్యను ఆశీర్వ దించి బహుమతిని అందజేశారు.ఈ సంద ర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ గంగారపురాందాస్‌చౌదరి,గంగారపు స్వాతి లు రాజకీయంగా మదనపల్లి నియో జకవర్గ ప్రజలకు సుపరిచితు లన్నారు. పదవులు ఉన్నా,లేకున్నా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం వారు పరితపిస్తుంటారని కొనియా డారు.చిన్నారివిరాట్‌అగస్త్య ఉన్నత విద్యలను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని తద్వారా అవ్వతాత, తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలను పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీవైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్,చిప్పిలిహరి,జనసేనపార్టీ నాయకులు, కూటమినాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

సత్య కుమార్ యువసేన వ్యవస్థాపకులు రెడ్డి చర్ల శంకర్

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** చిన్నగొల్లపల్లి గ్రామానికి చెందిన ఒక స్త్రీకి ఓ రక్తం కావా లని సత్య కుమార్ యువసేన వ్యవస్థాపకులు రెడ్డిచెర్ల శంకర్ ని అత్యవసరమని సంప్రదిం చగా మిత్రుడు భూమల సత్యనారాయణ, తమ్ముడు రెడ్డిచెర్ల వెంకటరమణ కి తెలియజేయగా వారు దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేశారు.యువకుల్లారా రక్త దానం చేయడం వల్లన మీకు ఎలాంటి సమస్య ఉండదు..మీరు ఇంకా ఆరోగ్యంగా ఉంటారు..యువత తోనే మార్పు సాధ్యం, యువత ముందుకు రావాలని సత్య కుమార్ యువసేన వ్యవస్థాపకులు రెడ్డిచెర్ల శంకర్ తెలియజేశారు...12 వ సారి రక్తదానం చేసిన మిత్రుడు భూమల సత్య నారాయణ, 02 వ సారి రక్తదానం చేసిన రెడ్డిచెర్ల వెంక టరమణని అభినందించడం జరిగింది.




# నియోజకవర్గ పరిశీలకులకు ఘన సన్మానం



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ రెడ్డి,తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, తంబళ్లపల్లె మండల ఎన్నికల పరిశీలకుడు రెడ్డప్పను పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి బాట పట్టి స్తున్న జయచంద్రారెడ్డి నాయకత్వాన్ని బలప రుస్తూప్రతిగ్రామంలోపార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో కమిటీ ఎన్నికలు ఏకగ్రీవాలు కావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఎన్నికల పరిశీలకులు సైతం క్షేత్రస్థాయిలో కమిటీ ఎన్నికల నిర్వహణతో ప్రతి కార్యకర్త తమ మనోభావాలను చెప్పుకొని అవకాశం కలగడం హర్షనీయ మన్నారు. జయ చం ద్రారెడ్డి నాయకత్వంలో నేడు జరుగుతున్న సుపరిపాలనకు మొదటి మెట్టు కార్యక్ర మానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తున్న తీరు ఆయన చేస్తున్న సేవకు దర్పణమని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలోరాజంపేట బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, బీసీ నేత మీసాల భాస్కర్ నాయుడు, యువనేత జగదీష్, రైతు నాయకుడు జయరాం రెడ్డి పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయండి

- నాలుగు లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలి - వినాశకరమైన ప్రైవేటుకర విధానాల్ని విడనాడాలి
- కనీస వేతనాలు అమలు చేయాలి - ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి చంద్ర జిల్లా కార్యదర్శి సికిందర్ పిలుపు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్ర సమ్మెను విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి చంద్ర జిల్లా కార్యదర్శి సికిందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల పైన నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ కార్మిక సంఘా ల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశ సంపదను ఆదానీ, అంబానీలకి తాకట్టు పెడుతూ అప్ప నంగాదేశసంపదని అప్పజెవటాన్ని కార్మిక సంఘాలుగా భవన నిర్మాణ ఆటో సివిల్ సప్లై సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, పెరిగినటువంటి ధరలను తగ్గించాలని విశాఖఉక్కుపరిశ్రమనుప్రభుత్వరంగులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని ఆయన పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మికులు నాయకులు నరసింహ, సుబ్రహ్మణ్యం, జయరామయ్య, భీమయ్య మల్లికార్జున శ్రీరాములు భాష గోవిందు కే రామయ్య పాల్గొన్నారు.

# బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధునికొండలో బుద్ధుని విగ్రహాలపై పలుమార్లుగా దాడులకు పాల్పడుతున్న ముష్కరులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు డిమాండ్ చేశారు.గత రెండు,మూడు రోజుల క్రితం బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహం తలనరికి చేతిలో పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేసిన ముష్కరులను పోలీసులు గుర్తించాలని,గతంలో ఎలాంటి పటిష్టమైన చర్యలు పోలీసు వారు చేపట్టకపోవడం వల్ల మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతమవు తున్నాయని వీరు వాపోయారు.నేడు బుద్ధుని కొండను బహుజనసేన బృందం సందర్శించి జరిగిన సంఘటనను పరిశీలన చేసి విచారం వ్యక్తం చేశారు.మదనపల్లి శాంతి భద్రతలకు నిలయంగా, మతసా మరస్యానికి ఆదర్శంగా హిందువులకు బసినికొండ,మహమ్మ దీయు లకు ఒన్నూరు సాబ్ గుట్ట,బుద్ధిష్టులకు,అంబేద్కరిస్టులకు బుద్ధుని కొండ ఇలా సామరస్యానికి ప్రత్యేకంగా ఉన్నాయని వీరు కొనియా డారు.గతంలో బుద్ధుని కొండపై జరిగిన దాడుల పట్ల,పోలీసుల చర్యలు పటిష్టంగా లేకపోవడం వల్ల దుండగులను గుర్తించకపోవడం వల్ల,ఇలాంటి చర్యలు పునరావృతమవుతున్నాయని ఇప్పటికైనా పోలీస్ డిపార్టుమెంట్ తక్షణమే స్పందించి పటిష్టమైన చర్యలు భద్రతా ఏర్పాట్లు చేయాలని వీరు సూచించారు.ఈ విషయం దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచంలోఉన్నబుద్ధిష్టులు అందరికీ సమాచారం వెళుతుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుద్ధిష్ట సంఘాలన్నీ కూడా సందర్శించే పరిస్థితి ఉందని,ఇది రాష్ట్ర సమస్యగా మారబోతుందని వీరు హెచ్చరించారు. బుద్ధునికొండ సందర్శన కార్యక్రమంలో బహుజన సేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి,రాఘవేంద్ర యాదవ్,కుమ్మ్మ హరిబాబు,బీసీ నాయకులుజయశంకర్,బురుజు శివశంకర్,మైనార్టీ నాయకులు నూర్ ఆలాం,క్రిస్టియన్ నాయకుడు మిథున్ కుమార్,భాను ప్రకాష్,సొట్ట రెడ్ శేఖర్,మావిళ్ళ వెంకటేష్,పలక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని విగ్రహం ధ్వంసం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

– బాస్ చేపట్టిన నిరసనలో నేతల హెచ్చరిక – ఆందోళనకు మద్దతు పలికిన ఉభయ కమ్యూనిస్టులు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె గ్రామీణ మండలం,అంకిశెట్టిపల్లి బుద్ధునికొండపై కొలువై ఉన్న గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసి,తలనరికి కాళ్ల దగ్గర పెట్టిన ఉన్మాదులను పట్టుకొని,వారి తలలను తెగనరికే శక్తి తమకు కూడా ఉందని,అయితే తాము అహింసను కోరుకునే వారము గనుక,చట్టభద్ధమైన పరిష్కారం కొరకు పోలీసులపై ఆధారపడ్డామని, పోలీసులు నిర్లక్ష్యం చేస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటా యని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) అధినేత ఉపాసక పీటీయం శివప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు.బుద్ధుని కొండలో బుద్ధుని తల నరికిన దుర్ఘటనపై గురువారం మదనపల్లెలోని న్యూ అంబేద్కర్ సర్కిల్ వద్ద బాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.పీటీయం శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన దీక్షలో సిపిఐ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ తోపు కృష్ణప్ప,సీపీఎం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొని,బుద్ధుని తలనరికిన ఘటనను తీవ్రంగా ఖండించారు.పోలీసుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు.దోషులను గుర్తించి వెంటనే అరెస్టు చేయకపోతే,బాస్ సంస్థతో కలిసి ఆందోళన ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ బుద్ధునికొండను మానవ వికాస కేంద్రంగా, గొప్ప ఆధ్యాత్మిక చైతన్య కేంద్రంగా రూపొందించాలన్న ఉన్నతాశయంతో,బుద్ధ అంబేద్కర్ సమాజ్ ట్రస్ట్ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి బుద్ధునికొండలో ఒక్కొక్కటిగా నిర్మాణాలుచేస్తుంటే,కొందమంది ఉన్మాదులు ఒక్కొక్కటిగా ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం నిన్న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రూరల్ సీఐ కళా వెంకటరమణకు వాట్సాప్ ద్వారా,టెక్ట్స్ మెసేజ్,ఫోటోలు పంపినా అతను స్పందించలేదని,ఆ తర్వాత డిఎస్పీకి అదే మెసేజ్,ఫోటోలు ఫార్వర్డ్ చేసినా స్పందించలేదని చెప్పారు.ఈ ఘటన వెనుక ఎవరో రాజకీయ ప్రముఖుల హస్తం ఉందని, అందుకే పోలీసులు ఏమాత్రంస్పందించలేదన్నారు.బుద్ధున్ని,బౌద్ధ అమరావతిని వాడుకుంటూ సౌత్ ఆసియా దేశాల సహకారం పొందుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే ఈ ఘటనపై స్పందించి,పోలీసులకు కఠిన ఆదేశాలు ఇవ్వాలని,లేనిపక్షంలో ఛలో అమరావతి పేరుతో నిరసనకు పిలుపునిస్తామని తెలిపారు.ఉదయం 11–30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరిగిన ఈ నిరసన దీక్షలో బాస్ కేంద్ర కమిటీ ప్రతినిధి కె.వి. రమణ,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్,రాష్ట్ర కోశాధికారి నీరుగట్టి రమణ,జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల బయన్న,స్థానికనాయకులుజీవీరమణ,కృష్ణ, జనార్దన్, రెడ్డెప్ప, సింగన్న,రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఇందులో భాగంగా సైదాపేటలో నూతనంగా మంజూరైన మురుగునీటి కాలువ మరియు గొల్లపల్లిలో నూతనంగా మంజూరైన త్రాగునీరు మినరల్ వాటర్ ప్లాంట్ భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్ బాబు,కమిషనర్ కె.ప్రమీల,తెలుగుదేశం నాయకులు శ్రీరామినేని సహదేవ నాయుడు,మాకినేని చంద్రశేఖర్,రామశెట్టి రెడ్డి కేశవ,బండిపవన్ కుమార్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ప్రజలకుఎటువంటి ఇబ్బందీ లేకుండా మురుగునీటి కాలువలు,సిసి రోడ్లు నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా కోట్లాది రూపాయలతో పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.అనంతరం చైర్ పర్సన్ మనూజా రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామన్నారు.ప్రజలశ్రేయస్సుకుఅధిక ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# సుపరి పాలనకు తొలి అడుగు టిడిపి కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు మండలం వీపీర్ కండ్రిగ పంచాయతీ,సిద్ధిరాజు కండ్రిగ, ,దే శెట్టి పల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి లిరైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, గ్రామంలోని ప్రతి ఇంటిని స్వయంగా సందర్శించారు.ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించిన ముక్కా రూపానంద రెడ్డి , అవసరాలు, ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలు, ప్రజలకు అందుతున్న లబ్ధులపై వివరంగా తెలియజేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరంలో రైల్వే కోడూరు ప్రజల కోసం తామ చేపట్టిన పలు కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను నేరుగా వినటం ద్వారా ప్రజల ఆశలు, అభీష్టాలు ఏంటి అనేది తెలుసుకోవచ్చు. ప్రజలతో బంధం బలపడితే, అభివృద్ధి మార్గంస్పష్టమవుతుంది,అనిఅన్నారు.వీపీర్కండ్రిగ పంచాయతీ, సిద్ధిరాజుకండ్రిగ,దే శెట్టి పల్లి గ్రామంలో మహిళలు, యువత, పెద్దలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై టీడీపీకి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామంలో విస్తృత స్థాయిలో స్పందన లభించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# తాగునీటి పథకాలపై అధికారులతో సమీక్ష



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువుమండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో హరినారాయణ అధికారులతో తాగునీటి పథకాలపై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్నీటి సంబంధితపథకాలపై టైఫా యిడ్, డెంగ్యూ, మలేరియా వంటి అంటు వ్యాధులను నివారిం చడమే లక్ష్యంగా నీటి కాలుష్యాన్ని నివారించేందుకు అవసరమైన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో హౌసింగ్ఏఇ చక్రపాణి, మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గ ఉత్తమ బిఎల్ఓగా ఎన్నికైన శివరాజా

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు, తదితర ప్రక్రియలు చేసే బూత్ లెవెల్ అధికారుల శిక్షణకు అన్నమయ్య జిల్లా ప్రతి నియోజకవర్గము నుండి ఉత్తమ బిఎల్ఓ లను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా రాజంపేట నియోజకవర్గం నుండి ఊటు కూరు వీఆర్వో ఎం. శివరాజా రాజంపేట నియోజకవర్గ ఉత్తమ బిఎల్ఓగా ఎంపిక చేసి వీరందరికీ గురువారం నుంచి ఢిల్లీలో శిక్షణ ప్రారంభించారు. ఈ నెల మూడో తేదీ నుంచి రెండు రోజులపాటు



ఎంపికైన బిఎల్ఓ అందరికీ శిక్షణ ఇవ్వనున్నారు. ఇలా శిక్షణ పొందిన వారు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిఎల్ఓ లకు శిక్షణ ఇవ్వనున్నారు.

# పంచాయతీ నిధుల పై సమావేశం

**సంబేపల్లి మేజర్న్యూస్:** గ్రామ పంచాయతీల నిధులపైపంచాయతీ కార్యదర్శులు , ఇంజనీరింగ్ సహాయకులతో గురువారం మండల పరిషత్ కార్యాలయం లో సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో రామచంద్రం తెలిపారు. పంచాయతీకి సంబంధించి లెగిసి వేస్ట్, లింక్ రోడ్స్, హ్యాండ్ పంప్స్, 15 ఆర్థిక సంవత్సరం పంచాయతీ నిధుల పైన తెలియ జేశారు..గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో ఆర్థిక వనరుల పై తెలియజేశారు ఈ కార్యక్ర మంలో ఈ ఓ ఆర్ డి సురేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహేశ్వరి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టండి

▶▶ నారాయణరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆకస్మికంగా తనిఖీ ▶▶ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఇంటింటి చెత్త సేకరణ ▶▶ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**సంబెపల్లి,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటలకే ఇంటింటి చెత్త సేకరణ పనులు చేపట్టి పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం సంబెపల్లి మండలంలోని నారాయణరెడ్డి పల్లి గ్రామంలో చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా నారాయణరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎంతమంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు, రోజూ ఎంత చెత్త వస్తుంది, సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు, తడి చెత్త పొడి చెత్త విడివిడిగా వేరు చేస్తున్నారా లేదా, నేడు ఎంత మంది నుంచి చెత్త సేకరించారు, గృహాల నుండి చెత్తను ఏ సమయం నుండి ఏ సమయం లోపల సేకరిస్తున్నారు, ట్రై సైకిల్ ఎన్ని ఉన్నాయని, శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎప్పటివరకు ఇచ్చారు, 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎంత ఉన్నాయి సంబంధిత వివరాలను పంచాయతీ సెక్రటరీ రవీంద్రను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో 13 పల్లెలు వున్నాయని, ప్రతిపల్లెలో వారానికి రెండు రోజులు చెత్త సేకరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ నివేదించారు. పంచాయతీలోఉన్ననలుగురు పారిశుద్ధ్య సిబ్బందిచే ప్రతి 250 ఇండ్లకు ఒక శానిటేషన్ వర్కర్ చొప్పున ప్రతిరోజు ఆరు గంటల నుండి 10 గంటల వరకు చెత్త సేకరించడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. శానిటేషన్ వర్కర్లకు ఏప్రిల్ మాసం వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని, 15 ఫైనాన్స్ నిధులు పంచాయతీలో లేవని పంచాయతీ సెక్రెటరీ రవీంద్రా జిల్లా కలెక్టర్ కు నివేదించారు. అనంతరం నారాయణ రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పొన్నేరు వాళ్ళ పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ గ్రామంలో చెత్త సేకరించుటకు రోజు వస్తున్నారా, లేక వారానికి ఒకసారి వస్తున్నారా అని కలెక్టర్ ప్రశ్నించగా వారానికి రెండు సార్లు వస్తారని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను లు కడుతున్నారా, నీటి వసతి, రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించేవిధంగాచర్యలు తీసుకోవాలని, గ్రామంలో చెల్లించే పన్నులద్వారా వచ్చే నిధుల నుండి పంచాయతీ పరిధిలోని రోడ్లు వీధి దీపాలు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, విద్యుత్ ను ఆదా చేసి తద్వారా ఆదాయాన్ని పొందాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, డిపిఓ రాధమ్మ, సెక్రటరీ రవీంద్ర , మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఆర్‌పిఐ అధ్యక్షులు బొమ్మవరం సుబ్బనరసయ్య

**ఓబుళవారిపల్లి,మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ పరిధి లోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్టి ఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(అలింకో )వారి ఆధ్వర్యంలోదివ్యాంగులకు వినికిడి యంత్రాల పంపిణికార్యక్రమంలోపాల్గొన్నఆర్‌పిఐ అధ్యక్షులు సుబ్బనరసయ్య .చిత్తూరు పట్టణం పీవీకేయన్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రభుత్వ కార్య క్రమ ము నందు ట్రై సైకిల్లు ,వినికిడి పరికరాలు , అంధులకు స్టిక్ లు అలాగే ముఖ్య మైన పరికరాల ను కేంద్ర మంత్రి తో కలిసి అందజేశారు. ముఖ్య అధితిగా కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ఆంధ్ర ప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి , చిత్తూరు జిల్లా ఎమ్ పి దగ్గు మళ్ళ ప్రసాద్ , చిత్తూరు ఎమ్ఎల్ఏ గురజాల జగన్ మోహన్ ఇంకా ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో అంద జేయడం జరిగినది . ముందుగా ఈ కార్య క్రమం కు విచ్చేసిన కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే కి పుష్ప గుచ్ఛంనుఆర్‌పిఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్య అందించారు. ఆర్‌పిఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ , చిత్తూరు జిల్లా అధ్యక్షులు మునెప్ప తదితరులు పాల్గొన్నారు.



## గోవిందమ్మ చెరువులో గుడిసెల నిర్మాణాలు

– పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్న అధికారులు



గోవిందమ్మ చెరువు దగ్గర ఇంటి నిర్మాణాలు చేపట్టిన వలస వచ్చిన కుటుంబాలు

**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** గోవిందమ్మ చెరువు దగ్గర వల సవచ్చినకుటుంబాలుగత కొద్ది సంవత్సరాలుగా అక్కడే గుడిసెలు నిర్మాణాలు చేసుకుంటూ వెళుతున్నారు. ఒకటి కాదు రెండు కాదుఏకంగాఎక్కువగాగుడిసెలు కట్టుకొని దర్జాగా ఉంటున్నారు. ఇదేమిటయ్య ఇక్కడ ప్రభుత్వ స్థలాలు ఇక్కడ కట్టుకుంటే అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పినా వినకుండా మొండిగా వాదిస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే మంగంపేట బైరైటీస్ ప్రాంతంలో ఇలా జరుగుతూ ఉన్న అటు రెవెన్యూ వ్యవస్థ కాని ఇటు ఏపీ ఎం డి సిసంస్థ కానీ ఇరిగేషన్ అధికారులు గానీ పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. చూపుడుకు ఒక కుటుంబం వచ్చి అక్కడ చేరినట్టు చేరి ఇంకా కొంతమందిని పోగేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ఎన్నోసార్లు పై అధికారులు తెలిపిన స్పందన లేదు ప్రభుత్వ స్థలాలను కుంటలను, చెరువులను, కాపాడవలసిన అధికారులుఅటుపక్కకుకన్నెత్తికూడాచూడడంలేదు ఇకనైనా పైఅ ధి కారులస్పందించిఅక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలు ఆపి ప్రభుత్వం ఆస్తులను కాపాడుతున్న అవసరం ఎంతైనా ఉంది.

## అమ్మవారికి భక్తితో బోనాలు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని తిమ్మ సముద్రం మర్రి చెట్టు ప్రాంతం లోని ఆలయంలో కొలువు దీరిన ఏపూరమ్మ కు తిమ్మసముద్రం,లగిసెట్టి పల్లె లలోని ప్రతి ఇంటి నుంచి భక్తులు మంగళ వాయిద్యాల , డప్పు దరువుల మధ్య బాణా సంచ కాలుస్తూ గురువారం బోనాలు, పూజా సామాగ్రితో పోతులరాజు విగ్రహంతో కలిసి సామూహికంగా ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పూజల అనంతరముఆలయంలోని అమ్మ వారికి బోణాలలోని ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి అమ్మవారి ఆయుధమైన త్రిశూలం వద్ద కొబ్బరి కాయలు కొట్టి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.



## గ్రామాలలో మేజిక్ డ్రైన్ నిర్మిద్దాం : డ్వామా పిడి వెంకటరత్నం

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో మేజిక్ డ్రైన్ పనులు చేపడతామని డ్వామా పిడి వెంకటరత్నం తెలి పారు. గురువారం రెడ్డివారిపల్లె గ్రామంలో పనులను గుర్తిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లలో వాడే నీళ్లు మేజిక్ డ్రైన్ అనుసంధానం చేయడంతో నీరు నేరుగా భూమిలోకి ఇంకిపోతుందన్నారు. దుర్వాసన రాకుండాఉంటుందన్నారు. గ్రామాలలో మురుగునీటి నిలు వ సమస్య ఉండదని తెలియజేశారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. గ్రామాలలోఈ పనులను చేప డితేఉపయోగకరంగాఉంటాయనితెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏపీవో రెడ్డి జవహర్ ఏపీఓజే ఈ వెంకటపతి, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు,షమీ ఉల్లా, పవన్ కుమార్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ సూర్య కిరణ్ పాల్గొన్నారు



## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# పోలంరెడ్డి దినేష్ రెడ్డికి కలిసిన శ్రీరామ్ చినబాబు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పర్యటించారు.ఈ నేపథ్యంలో మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మరియు రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత



ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు బీజేపీ యువనాయకులు శ్రీకాంత్ తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా హార్సిలీహిల్స్ ప్రాముఖ్యతను దినేష్ రెడ్డికి శ్రీరామ్ చినబాబు వివరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారన్నారు. కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం దినేష్ రెడ్డి మాట్లాడుతూ హార్సిలీహిల్స్ అందాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఇక్కడ వివిధ రకాల మొక్కలు,చెట్లు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు.ఈ పర్యాటక కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పర్యావరణాన్ని పెంపొందించి,హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ వెల్లడిం చారు.

## నేడుమండల సాధారణ సర్వసభ్య సమావేశం

**- ఎంపీడీవో కృష్ణవేణి వెల్లడి**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మండల సాధారణ సర్వసభ్య సమావేశం నేడే స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణవేణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చించనున్నారన్నారు.అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు.ఈ సమావేశానికి మండలంలోని ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపిటిసిలు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

# ప్రకృతిని కాపాడుకోవడం సామాజిక బాధ్యత

నందలూరు మేజర్ న్యూస్: వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇవాళ అరవపల్లి జిల్లా పరిషత్ మైదానము నందు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో నందలూరు పి.హెచ్.సి. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తనికంటి వెంకటనారాయణ గారు పాల్గొని మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని భావితరాలకు ప్రకృతి ఫలితాలను అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు, ఇదే సందర్భంలో నందలూరు క్లబ్ సభ్యులు రోగుల సౌకర్యార్థం వారి ఇబ్బందులు గమనించి గతంలో నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచములను పరుపులను అందజేయడం అభినందనీయమని క్లబ్ సభ్యుల మరిన్ని సేవా కార్యక్రమాలకు మా వంతు చేదోడు కూడా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.మన్నెం రామమోహన్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ద్వారా జీవ వైవిధ్యాన్ని పెంచుకోవచ్చని తద్వారా రాబోయే రోజుల్లో మానవాళి మనుగడకు మంచి చేసిన వారం అవుతామని ప్రకృతి మానవునికి ఎంతో ఇస్తుందని కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి హరిత గ్రామం లక్ష్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుర్రా మణి యాదవ్, మోడపోతుల రాము, ఉప్పు శెట్టి సుధీర్, గురు ప్రసాద్, మంటి మారయ్య, సునీల్ రెడ్డి, జంగం శెట్టి హరి, హేమంత్, సుబ్బారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

